భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి

పలిమెల, అక్టోబర్ 19 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సమీకృత భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె మండలానికి మంజూరైన పీహెచ్‌సీ, సమీకృత భవనాలకు కేటాయించిన స్థలాలను చదును చేయించి మార్కింగ్ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు భవనాలు పూర్తయితే గ్రామీణ ప్రాంత ప్రజలకు విద్య, వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో మధుసూదన్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో ప్రకాశ్‌రెడ్డి, కాంట్రాక్టర్ శ్రీరామ్‌రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంఈవో

ములుగురూరల్, అక్టోబర్ 19 : మండలంలోని బండారుపల్లి టీజీఆర్ఎస్ పాఠశాల ప్రాంగణంలో శనివారం బాలికలకు నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఎంఈవో శ్రీనివాసులు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి అండర్-14 విభాగంలో వాలీబాల్, అండర్-17 ఖో-ఖో పోటీలకు ఎంపికైన బాలికలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజు, గురుకుల ప్రిన్సిపాల్ అమృత్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ఐ బలుగూరి మేణు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రెసిడెంట్ గుండెబోయిన మల్లయ్య, ఐటీడీఏ స్పోర్ట్స్ ఆఫీసర్ ఆదినారాయణ, పీఈటీ రాజ్‌కుమార్, జగదీశ్, నాగేందర్, సమ్మయ్య, నాగేందర్, శరత్, దీప్తి, కృష్ణ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సూర్యచంద్రకళ

మాట్లాడుతున్న ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి

మంగపేట, అక్టోబర్ 19 : విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్‌వీపీ సూర్యచంద్రకళ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశ భవిష్యత్ పాఠశాల నుంచే ప్రారంభమవుతుందన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాల వల్ల జరిగే పరిణామాలు, పోక్సో చట్టం, మోటార్ వెహికిల్ యాక్టు గురించి వివరించారు. సదస్సులో జడ్జీలు కన్నయ్యలాల్, డీ రామ్మోహన్‌రెడ్డి, జే సౌఖ్య, సీఐ శ్రీనివాస్, ఎస్సై టీవీఆర్ సూరి, పాఠశాల హెచ్ఎం మేనక, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మంగపేటలో విద్యుత్ వినియోగదారుల సదస్సు

మంగపేట, అక్టోబర్ 19 : మండలం కేంద్రంలోని సబ్‌స్టేషన్ కార్యాలయంలో శనివారం విద్యుత్ వినియోగదారులు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగపేటతోపాటు, ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాలకు చెందిన పలువురు వినియోగదారులు బిల్లులు, ఓవర్‌లోడు, లూజ్ కనెక్షన్లు, దెబ్బతిన్న విద్యుత్ లైన్‌ల కేబుల్‌లకు సంబందించి సమస్యలపై తెలంగాణ ఎన్‌పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ వేణుగోపాలచారికి వినతిపత్రాలు అందజేశారు. వినతులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. సదస్సులో టీజీ ఎన్పీడీసీఎల్ టెక్నికల్, ఫైనాన్స్ విభాగాల సభ్యులు రమేశ్, చరణ్‌దాస్, డీఈ పీ నాగేశ్వర్‌రావు, ఎస్‌డీఈ సుధాకర్, మూడు మండలాల ఏఈలు కృష్ణారావు, అశోక్, స్వామి, పలువురు సబ్ ఇంజినీర్లు, వినియోగదారులు పాల్గొన్నారు.

షెడ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

ములుగురూరల్, అక్టోబర్ 19 : ములుగు మండలంలోని మల్లంపల్లి, జంగాలపల్లి అంగడి మైదానంలో నూతనంగా నిర్మిస్తున్న షెడ్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ టీఎస్ దివాకర సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మల్లంపల్లి, జంగాలపల్లి మార్కెట్‌లో అదనంగా నిర్మిస్తున్న షెడ్లను ఆయన పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ పనులు నిర్దిష్ట గడువులోగా జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ సంపత్‌రావు, ఏపీవో రాజు, జేఈ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ సతీశ్, జీపీ కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★HANAMKONDA లోటస్ కాలని, యాదవనగర్ పెట్రోల్‌పంప్ దగ్గర గల నా 166Sq.Yds, 172 Sq.Yds, 176 Sq.Yds, West Face ప్లాట్‌లు అమ్మబడును. Cont: 9908585485.
NTW-

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

WANTED PLOTS

★★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All

WANTED

★Req. Cashier, Female Waiter, South Indian Lunch & Tandoori Master, Housekeeping for Restaurant @ AS Rao Nagar. 9393123493, 7995900498.
NT-334839-All

PLOTS FOR SALE

★యాదగిరిగుట్ట, పంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ యందు బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రిసార్ట్స్, స్విమ్మింగ్ పూల్, పార్క్ అన్ని వసతులతో. Contact: 8106340199.
NT-333076

WANTED TEACHERS

★Primary Female Teachers to teach(I to v) Telugu & Social And wanted Male warden good salary for fluent English, ELOHIM SCHOOL, Kommala ,wgl, 9390112329,7702026999.
NTW-326339

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

అణగారిన వర్గాలను ఇబ్బందిపెడితే ఉపేక్షించం

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- ములుగు, జయశంకర్ జిల్లాల్లో పర్యటన

ములుగు : మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర కమిషన్ చైర్మన్ వెంకటయ్య

ములుగురూరల్/ భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 19 : ఎస్సీ, ఎస్టీలు, ఇతర అణగారిన వర్గాలకు చెందిన ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించేదిలేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో పర్యటించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌తో పాటు సభ్యులకు కలెక్టర్లు టీఎస్ దివాకర్, రాహుల్‌శర్మ, ఎస్పీలు శబరీష్, కిరణ్‌ఖరే స్వాగతం పలికారు. ఆయా కలెక్టరేట్లలో వేర్వేరుగా నిర్వహించిన సమావేశాల్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను 15రోజుల్లో పరిష్కరించాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు న్యాయం కోసం వచ్చే ప్రజలకు మర్యాద ఇస్తూ ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానాన్ని పక్కాగా అమలు చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా పోలీస్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అలసత్వం వహించే అధికారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతి నెలా చివరి వారంలో సివిల్ రైట్స్ డేతో పాటు ప్రతీ మూడు నెలలకు ఒక సారి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మా నిటరింగ్ కమిటీ సమావేశాలను నిర్వహించాలని ఆదేశించారు. ములుగు కలెక్టర్, ఎస్పీ చక్కగా పనిచేస్తున్నారని, ప్రజల్లో మంచి పేరు వినిపిస్తుందని చైర్మన్ వారిని అభినందించారు. భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో ఎస్సీల ఇండ్లు కూల్చారని బాధితులు తెలుపగా నివేదికలు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూ సమస్యలున్న మండలాల్లో గ్రామ సభలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అట్రాసిటీ కేసుల్లో ఎలాంటి విచారణ అవసరం లేకుండా తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీస్ శాఖకు సూచించారు. కలెక్టర్లు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ప్రతి నెలా పౌర హక్కుల దినోత్సవం నిర్వహించేందుకు ప్రణాళిక తయారు చేస్తామని తెలిపారు. భూపాలపల్లి జిల్లాల్లో భూములకు సంబంధించి 17కేసులు పెండింగ్ ఉన్నాయని, వారంలో పరిష్కరించి నివేదిక ఇస్తామని, జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ డీడీ పోస్టు ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం పలువురు ఎస్సీ, ఎస్టీలు తమ సమస్యలపై కమిషన్ సభ్యులకు వినతిపత్రాలు ఇచ్చారు. సమావేశాల్లో కమిషన్ సభ్యులు నీలాదేవి, రాంబాబునాయక్, ప్రవీణ్, భూపాలపల్లి డీఎఫ్‌వో రాహుల్‌కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు మహేందర్‌జీ, సంపత్‌రావు, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ములుగు జిల్లా అటవీశాఖ అధికారి వసంత, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రామప్పను సందర్శించిన అమెరికన్ సైంటిస్ట్

శిల్పకళ గురించి వివరిస్తున్న సూర్యకిరణ్

వెంకటాపూర్, అక్టోబర్ 19 : మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని అమెరికాకు చెందిన సైంటిస్ట్ ఆండ్రీ సందర్శించారు. ఈ సందర్భంగా అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్‌లు ప్రత్యేక పూజలు చేసి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టతను, కాకతీయుల చరిత్ర అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్యకిరణ్ వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామప్ప శిల్పకళ సంపదను కొనియాడారు.

అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పరిపాలన : సీపీఎం

ములుగురూరల్, అక్టోబర్ 19 : సీఎం రేవంత్‌రెడ్డి పూటకోమాట మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా పరిపాలిస్తున్నాడని సీపీఎం కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు క్రెచ్ సెంటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ టీఎస్ దివాకరకు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి, సీపీఎం నాయకుడు గపూర్‌పాషా, అంగన్‌వాడీ టీచర్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సరోజన, సమ్మక్క పాల్గొన్నారు.

నాగేందర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న బాదం ప్రవీణ్, సభ్యులు

రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిని కలిసిన జిల్లా కమిటీ

ములుగురూరల్, అక్టోబర్ 19 : రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంప నాగేందర్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు బాదం ప్రవీణ్ బృందం శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు నాగేందర్‌కు పుష్పగుచ్ఛాలు అందించారు. అనంతరం ఆయన నూతన అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు సమ్మిరెడ్డి, కార్యదర్శి సహోదర్‌రెడ్డి, కోశాధికారి మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ హరినాథ్, ఉపాధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, రఘోత్తం, సంయుక్త కార్యదర్శి భద్రయ్య, లక్ష్మీనారాయణ, శ్రావణ్‌కుమార్, అనిల్‌కుమార్ ఉన్నారు.

కొనసాగుతున్న వలంటీర్స్ క్యాంపెయిన్

వెంకటాపూర్, అక్టోబర్ 19 : రామప్పలో నిర్వహిస్తున్న వరల్డ్ హెరిటేజ్ వలంటీర్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం వలంటీర్స్, యువ టూరిజం క్లబ్ సభ్యులకు యోగా గురువు రాంబాబు ఆధ్వర్యంలో యోగా క్లాసులు నిర్వహించారు. అనంతరం పాలంపేట గ్రామంలోని రైతువేదికలో జీఎస్‌వీ సూర్యనారాయణ ఐకోమస్ ఇండియా ప్రొఫెసర్, కాకతీయ కల్చరల్ ల్యాండ్ డస్కేట్స్ అండ్ ఆర్కిటెక్చర్ ఆఫ్ కాకతీయ మాన్యుమెంట్స్‌పై, చరిత్రకారులు డీ సత్యనారయణ హిస్టరీ అండ్ కల్చరల్ అంత్రోపాలజీ ఆఫ్ రామప్ప టెంపుల్‌పై వివరించారు. రామప్ప సందర్శనకు వచ్చిన అమెరికన్ సైంటిస్ట్ వలంటీర్స్ శిక్షణ గురించి తెలుసుకుని వారితో కొద్దిసేపు మాట్లాడారు. ఆండ్రీకి కాకతీయ డైనస్టీ, డ్రోజర్‌ను బహూకరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ పాండురంగారావు, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్యకిరణ్, కాకతీయ హెరిటేజ్ ట్రస్టు సభ్యులు శ్రీధర్‌రావు, శ్రీనివాస్, బాబు, టూరిజం గైడ్స్, టూరిజం, పురావస్తుశాఖల సిబ్బంది పాల్గొన్నారు.

శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ

టేకుమట్ల, అక్టోబర్19 : మండల కేంద్రంలోని అంకుషాపూర్ రోడ్డు మార్గమధ్యంలో చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు శనివారం గ్రామస్తులు భూమి పూజ చేశారు. టేకుమట్ల-అంకుషాపూర్ మీదుగా చిట్యాల మండలం నవాబ్‌పేట వరకు రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా షాపులు, ఇంటి నిర్మాణాలను తొలగించాలని అధికారులు, గ్రామస్తులకు మధ్య చర్చలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో శివాజీ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేయడంతో మరింత గందరగోళం ఏర్పడింది. దీంతో ఎస్సై ప్రసాద్, ఎంపీవో సురేశ్, కార్యదర్శి సాంబశివ అక్కడికి చేరుకొని అనుమతి లేకుండా విగ్రహ ఏర్పాటు చేయొద్దని వారితో శివాజీ చిత్రపటాన్ని తీయించారు. అయితే రోడ్డు పనులు పూర్తి కాగానే విగ్రహం ఏర్పాటు చేస్తామని కొలుగూరి రమేశ్, కథం రాజేశ్వర్‌రావు తెలిపారు.

పెండింగ్ వేతనాల చెల్లింపులో న్యాయం చేయాలి

లేదంటే ఆమరణ దీక్షకైన సిద్ధమే : బిల్ట్ కార్మికులు

మాట్లాడుతున్న బిల్ట్ కార్మికులు

మంగపేట, అక్టోబర్ 19 : ఏళ్ల తరబడి కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీలో పని చేసిన తమకు న్యాయబద్ధంగా రావలసిన పెండింగ్ వేతనాలు, గ్రాడ్యూటీ, ఇతర అలవెన్సుల చెల్లింపుల్లో పూర్తి న్యాయం జరుగకపోతే అమరణ నిరాహార దీక్షకైనా సిద్ధమని పలువురు బిల్ట్ సీనియర్ కార్మికులు అన్నారు. ఈ మేరకు వారు శనివారం అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వేతన చెల్లింపులో బిల్ట్ యాజమాన్యం, కార్మిక జేఏసీ నాయకులు, ఫిన్‌క్విస్ సంస్థ యాజమాన్యం కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిల్ట్ మెయిన్ గేటు ముందు, హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ఆమరణ నిరాహార దీక్షలకు దిగుతామన్నారు. తమకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు మద్దతుగా నిలువాలని వారు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో కార్మికులు శ్రీనివాస్, నూకరాజు, కిషన్, పచ్చిగాల్ల వెంకటేశ్వర్లు, ప్రభాకర్‌రెడ్డి, ఇనుగాల వెంకట రాజిరెడ్డి, బానోత్ వసురాంనాయక్ పాల్గొన్నారు.

సింగరేణి విజయ పతాకం రెపరెపలాడాలి

సింగరేణి జీఎం హబీబ్ హుస్సేన్

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 19 : సింగరేణి విజయ పతాకం రెపరెపలాడేలా కృషి చేయాలని సింగరేణి భూపాలపల్లి జీఎం హబీబ్ హుస్సేన్ అన్నారు. అక్టోబర్ 16,17 తేదీల్లో గోదావరిఖని ఎంఆర్ఎస్ ఆర్‌జీ -2లో నిర్వహించిన జోనల్ మైన్స్ రెస్క్యూ కాంపిటేషన్ పోటీల్లో భూపాలపల్లి టీమ్ రెస్క్యూ, రికవరీ ఓవరాల్ రెండో స్థానం సాధించింది. భూపాలపల్లి టీమ్ కెప్టెన్ కే పూర్ణచందర్‌ను సెకండ్ బెస్ట్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. వారిని, రెస్క్యూ ఇన్‌చార్జి రవీందర్‌ను జీఎం అభినందించారు. డిసెంబర్ 10 నుంచి 15వ తేదీ వరకు ధన్‌బాద్‌లో జరిగే ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ కాంపిటేషన్‌లో పాల్గొని సింగరేణి విజయ పతాకం ఎగురవేయాలన్నారు. కార్యక్రమంలో ఏరియా ప్రతినిధి కావూరి మారుతి, టీమ్ సభ్యులు భానుప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, మురళి, వైస్‌కెప్టెన్ ప్రేంచంద్ పాల్గొన్నారు. అలాగే కృష్ణకాలనీ మినీ ఫంక్షన్ హాల్‌లో 21న సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సింగరేణి ఏరియా ప్రతినిధి కావూరి మారుతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మాతా ఆయుర్వేదిక్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ తరుపున డాక్టర్ విశ్వనాథ మహర్షి పాల్గొని దీర్ఘకాలిక వ్యాధులకు మందులు ఇస్తారన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రాష్ట్రంలో కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలి

కృష్ణకాలనీ, అక్టోబర్ 19 : విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందించాలంటే రాష్ట్రంలో కామన్ స్కూల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలని విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో కొమురయ్య భవన్ లో తెలంగాణ విద్యారంగం సమస్యలు, సవాళ్లు, కర్తవ్యాలు అనే అంశంపై రౌండ్ టేబు సమావేశం ఆన్‌లైన్‌లో నిర్వహించగా ముఖ్యఅతిథిగా లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని 30 వేల పాఠశాలలను అభివృద్ధి చేయడానికి బదులు, కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ అని, 17 ప్రభుత్వ యూనివర్సిటీలను అభివృద్ధి చేసే బదులు, కార్పొరేట్ పెట్టుబడి శక్తులకు ఊడిగం చేసే ఉద్యోగులను తయారు చేయడానికి స్కిల్ యూనివర్సిటీ వంటివి ఏర్పాటు చేయడం అట్టడుగు వర్గాలను విద్యకు దూరం చేయడమే అన్నారు.

పాఠశాల విద్యను విధ్వంసం చేసే 5 ప్లస్, 3 ప్లస్, 3 ప్లస్ 4 విధానాన్ని ప్రవేశపెట్టే ఆలోచనను మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విద్యా పరిరక్షణ కమిటీ ఈసీ మెంబర్ లింగారెడ్డి, టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్క తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీల సీజ్

మహాదేవపూర్, అక్టోబర్ 19 : అధిక లోడ్‌తో వెళ్తున్న మూడు ఇసుక లారీలను శనివారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై కే పవన్‌కుమార్ తన సిబ్బందితో కలిసి మండలంలోని ఎల్‌టీరోడ్డు మేడిగడ్డ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా పెద్దంపేట, పంకెన క్వారీ నుంచి వస్తున్న లారీలను ఆపి వే బిల్లులను పరిశీలించారు. నిర్దేశించిన బరువు కంటే అధిక ఇసుకను ఉన్నట్లు గుర్తించి కుదురుపల్లి వద్ద ఇసుకతో ఉన్న లారీలను వేయింగ్ చేయగా అధిక బరువు ఉన్నట్లు తేలిందన్నారు. వెంటనే లారీలను సీజ్ చేసి మండల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పర్యావరణ రక్షణ ప్రతి విద్యార్థి బాధ్యత

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 19 : పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ విద్యార్థిపై ఉందని ఎంఈవో దేవా అన్నారు. శుక్రవారం జంగేడు కేజీబీవీ పాఠశాలలో ' వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్'ను ఎన్‌జీసీ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎన్‌జీసీ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బీ విద్యాసాగర్, ఎంఈవో దేవా, జిల్లా సైన్స్ అధికారి బీ స్వామి హాజరయ్యారు. 60 పాఠశాలల నుంచి ఒక గైడ్ టీచర్, ఇద్దరు విదార్థులు పాల్గొన్నారు. ఎగ్జిబిషన్‌లో పనికి రాని వస్తువులతో ఒక మంచి మోడల్స్, ఎగ్జిబిట్స్ తయారుచేసి ప్రదర్శించారు. మొదటి బహుమతి కొంపెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రెండో బహుమతి డీఏవీ హై స్కూల్, మూడో బహుమతి గుడ్ మార్నింగ్ హై స్కూల్ విద్యార్థులు గెలుపొందాయి. వీటితో పాటుగా 12 కన్సోలేషన్ బహుమతులు కూడా ఇచ్చారు. న్యాయ నిర్ణేతలుగా భజన్ నాయక్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- పాండవుల గుట్ట, కోటంచ, నాపాక ఆలయాలు, గణపసముద్రం చెరువును సందర్శించిన టూరిజం అధికారులు

పాండవుల గుట్ట వివరాలు తెలుసుకుంటున్న టూరిజం అధికారులు

రేగొండ/ గణపురం/ చిట్యాల, అక్టోబర్ 19 : భూపాలపల్లి నియోజకవర్గాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం రేగొండ మండలంలోని తిరుమలగిరి శివారు పాండవుల గుట్టలు, కోటంచ ఆలయం, చిట్యాల మండలం నాపాక ఆలయం, గణపురం మండలంలోని గణపసముద్రం చెరువును ఎమ్మెల్యే జీఎస్ఆర్‌తో పాటు టూరిజం సీఈ వెంకటరమణ, జీఎం ఉపేందర్‌రెడ్డి పరిశీలించారు. మొదట కోటంచ ఆలయానికి వచ్చిన వారికి అర్చకులు స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడూతూ ఇప్పటికే ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ.12.15 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపసముద్రం, పాండవుల గుట్టలు, నాపాక దేవాలయం, లక్ష్మీనరసింహస్వామి ఆలయం, కోటగుళ్లు, రెడ్డి గుడి అభివృద్ధి కోసం ప్రణాళికలు తయారు చేసి ప్రభుత్వానికి పంపినట్లు చెప్పారు. గణపసముద్ర చెరువులో బోటింగ్ ఏర్పాటు చేసి బోటింగ్‌లో చిన్న చిన్న ఫంక్షన్లు చేసేలా ఏర్పాట్లు చేస్తానన్నారు. చెరువు కట్టపై అతిథి గృహం నిర్మిస్తామన్నారు. దీంతో గణపురానికి పర్యాటకుల తాకిడి పెరుగుతుందన్నారు.వారివెంట టూరిజం డీఈ ధన్‌రాజ్, ఎంపీడీవో రాంప్రసాద్, తహసీల్దార్ శ్వేత, ఆర్ఐ నరేశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటోజు కిష్టయ్య, ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్‌రావు, కాంగ్రెస్ నాయకులు ముల్కనూరి భ